ఒక గ్రామములో నీ పంటపొలం పెట్టించి నప్పుడూ, లేదా ఒక గ్రామము గుండా నీవు పోతూవుండి పరిశీలించినప్పుడూ (నీవు గ్రామసేవా కార్యకర్తవైతే తప్పకుండా ఆ పని చెయ్యి) ఎండిపోయిన గోడలమీద పేడ ముద్దలతో పిడకలు గుండ్రంగా పిడకలుగా తట్టి ఉంచటం చూశావా? వాటి ప్రయోజనం ఏమిటో తెలుసుకొన్నావా? కొంత పేడ గట్టిగా గాలి పీల్చినప్పుడు కుప్పలలో కలిపివేస్తారు. కొంత పేడతో ఇట్లా, గోడలకూ అంటుకుంటారు. చాలా పేడ పిడకలు చేసి కాల్చుకొంటారు— అంటే అన్నం వండుకోడానికి పొయ్యిలలో వేస్తారు, లేదా శీతాకాలంలో చలి కాచుకోవడానికి కుంపట్లో వేసుకొంటారు.

అయితే 'భూమిలో ఉండే లక్షణాలకీ దీనికీ సంబంధం ఏమిటి?' అని నీకు అడగాలని ఉండే ఉంటుంది. ఇదీ సంబంధం—పేడలో సూక్ష్మంగా ఈ లక్షణాలన్నీ ఉన్నవి—ఇది ప్రశస్తమైన ఎరువు. ఈ విధంగా ప్రకృతి భూమికి కావలసిన చాలా పదార్థములను సరఫరా చేస్తుంది. వ్యవసాయ పనులలో అనేక విధములుగా మనకు సహకరిస్తున్నవి. మనకు ఎరువు ఉత్పత్తిలో పశువులలో చాలా ముఖ్యమైనది.

అయితే దానిని మనము ఏమి చేస్తున్నాము? పొయ్యిలలో పడవేసి కాల్చివేస్తున్నాము. ఈ సంవత్సరంలో ఇంకో విషయం గమనించు. చెరకుపిప్పి, ఆకులు కూడా మంచి ఎరువులే అయినా, అవి ఎంతో మనకు కావలసినవైనా, మనము వాటిని కిరోసినులకు అమ్ముకొంటున్నాము. లక్షలకొద్దీ గ్రామములవచ్చిన మనుష్యులు ఇంత తెలివి తక్కువగా ప్రవర్తించటం ఎక్కడైనా గమనించావా?

ఇట్లా తెలివి తక్కువగా ప్రవర్తించే రైతులలో ఒకనివద్దకు—అతనిని రాముడందాము—వెళ్లి పేడను గల పొలములో వేసుకోడానికి బదులు పిడకలుగా చేసి ఎందుకు కాల్చి వేస్తున్నాడో అడుగుదాము.

'అది బాగా మండుతుంది,' అంటాడు రాముడు.

'పైరులు పెంచుకోడానికి అంతకన్న ఎక్కువ ఉపయోగకరం కాదూ,' అంటావు నీవు.

'కావచ్చు; మరి నేను అన్నం వండుకోవడం ఎట్లా?' అని అడుగుతాడు రాముడు.

'మేము బొగ్గు వాయువును వెలిగించి వండుకొంటాము,' అంటావు నీవు. అంతే రాముడు తల ఊపి ఊరుకొంటాడు. బొగ్గు వాయువు అంటే అతనికి తెలియదు. ఎప్పుడూ వినలేదు.

పెంచుటకు ప్రత్యేకించినట్లయితే వారి అవసరములకు కావలసినంత ధనము దాని వల్ల వస్తుందని ఒక పండితుడు లెక్క కట్టి చెప్పాడు.

మనము చాలా విషయాలు నేర్చుకొన్నాము, కాబట్టి మళ్లీ రామునివద్దకు వెళ్లి అతని సమస్య విడగొట్టడానికి తోడ్పడదాము.

అతనికి మనము మొట్టమొదట చెప్పేవిషయం ఏమిటంటే—గ్రామము లోని ఇతర రైతులతో సంప్రదించమనిన్నీ, వారందరూ వారి వారి పొలములలో ముప్పయ్యోవంతు భూమి ప్రత్యేకించి అందు సరియైన చెట్లను పెంచమనిన్నీ. చెట్లు పెరగడానికి అధమపక్షం మూడు సంవత్సరాలు పట్టుతుంది కాబట్టి అంతవరకు కమ్మని వంట చెరుకు రాదు.

అప్పటివరకూ రాముడు పిడకలు కాల్చుకుంటూ ఉండవలసిందేనా? కూడదు. ఈ లోపుగా వంటచెరుకు కొనుక్కోడానికి అతనికి కావలసింది డబ్బు. కాని అతనికి చేతిలో డబ్బు ఏమీన్నీ లేదు. చెడు సమయంగా వచ్చినందువల్ల అతనికి పైరువచ్చి అప్పు తీర్చేవరకు అతనికి డబ్బు బదులు ఇవ్వగలిగినవారు ఎవరైనా మనము పట్టాలి. అది గవర్నమెంటువారు చేయవలసినదని అని నా అభిప్రాయం. కాని మన దురదృష్టంవల్ల, రాముడు కట్టెలు కొనడానికి ఇచ్చేటందుకు ఈ రోజు గవర్నమెంటువద్ద డబ్బులేదు. రాముడు సహకార సంఘములో సభ్యుడైనట్లయితే అది అతనికి అప్పు ఇవ్వవచ్చును. అతని అదృష్టము కొద్దీ అప్పు పుట్టినట్లయితే అతని పొలము పూర్వముకన్న అధికముగా పండుతుంది కాబట్టి త్వరలోనే అప్పు తీర్చగలుగుతాడు. ఇంతేకాకుండా మూడేండ్లు అయ్యేసరికి అతడు వేసిన తోటనుండి అతనికీ, అతని పొరుగువారికీ సరిపోయే వంట చెరుకంతా వస్తుంది.

అట్టి సందర్భంలో వారు పూర్వముకన్న ఎక్కువ భాగ్యవంతులుగా ఉంటారు కాదూ? అవును, కాని కొన్ని సందేహాలు ఉన్నవి. చెట్లు పెంచ డానికి కొంత భూమి ప్రత్యేకించవలెనన్న బుద్ధి రామునకున్నూ అతని పొరుగువారికీ కలిగినట్లయితే, ఎవరైనా ఒకరు అతనికి అప్పు ఇచ్చినట్లయితే,—అన్నిటికన్న పెద్ద సరకు—మంచి పంటకు కావలసిన కాలవర్షము పర్జన్యుడు అనుగ్రహించి నట్లయితే, అట్లా జరుగుతుంది. ఎందుకంటే నీళ్లు లేక, ఎండి, ఏమీన్నీ పెరగని భూమిలో ఎరువువేసిమాత్రం ఏమిటి ప్రయోజనం? కాబట్టి మనము రాముని కోరి మనము వేసిన ప్లానులన్నీ సర్వమానవ ప్రయత్నములవలెనే నిష్ప్రయోజన మౌతవి, పైని చెప్పిన విధముగా జరగనట్లయితే.

గితే ఇప్పుడు తన పొలంమీద వచ్చేదానికంటె ఆయిదింతలు రామునకు వస్తుంది. ఇప్పుడు చూడండి, మంచి విత్తనములు, ఎరువులు, కొత్త వ్యవసాయపు పనిముట్లూ కొనుక్కోడానికి ఆతనికి ఎంత డబ్బు మిగులుతుందో!

రామునకు మరి 16 ఎకరాలు మనమిచ్చే మార్గం ఏమైనా ఉన్నదా? లేదేమి? ఉన్నది. ఒకమార్గం—ప్రక్క వారిపొలమును తీసుకొని వానికివ్వడం. ఇతర దేశాల్లో ఈ విధంగా చేసినారు. పొలములు ఎంత పెద్దవైతే సులువుగా ఉంటాయనో అంత పెద్దవి చేసినారు. మరి పొలములుపోయిన ప్రక్కవారు ఏమి చేయవలసి ఉంటుంది. ఇతర దేశాల్లో అట్టివారు ఇక పట్టణములలోనో, పరిశ్రమలలోనో ఇతర వ్యాపారములలో పని సంపాదించుకొన్నారు. అయితే ఇండియాలో కష్టాలు బహు ఎక్కువ. కాన్నైతే 15 కోట్ల ఎకరముల సాగుచేయదగ్గ భూమి బంజరుగాపడి ఉన్నది. ఈ భూమినంతేనా సాగుకు తెచ్చినా రైతు వక్కొంటికి ఒక ఎకరముమాత్రమే అదనముగా వస్తుంది. ఈ లోపుగా ఏమిటి చేసేది?

ఈ లోపుగా చేయదగ్గది ఒకటే — రాముడూ, అతని పొరుగు రైతులూ, కలుసుకోవాలి; వారి పొలములకు వేసుకొన్న కంచెలు తెగకొట్టాలి; ఉన్న భూమి అంతా వాళ్లు ఉమ్మడిగా సేద్యము చేసుకోవాలి.

రాముని పొరుగున ఉన్న రైతులు నలుగురికీ కూడా తలా 4 ఎకరాలు ఉన్నవనుకొందాము. అప్పుడు వారందరికీ కలిసి 20 ఎకరాలు ఉంటవి. వారందరికీ ఆ భూమిమీద



పై విషయములనుబట్టి స్ఫుటముగా గోచరమవుతున్న సంగతులు మూడు. మనము సుమారు సగము ముడిప్రత్తి ఎగుమతి చేస్తున్నాము. ఇంకొక సగము ప్రత్తి దిగుమతి చేస్తున్నాము. మనము కట్టుకొనే బట్టలలో ఎనిమిదవ వంతు దిగుమతి చేస్తున్నాము. బాగా ఆలోచించి చూస్తే యీ మూడు పనులలో ఏ ఒక్కటీ మనము చెయ్యవలసిన అవసరములేదని తెలుస్తుంది.

మొట్టమొదట ముడిప్రత్తి మన మెందుకు ఎగుమతి చెయ్యాలి. మన మిల్లు యజమానులంటారుగదా — 'మా చక్కని స్త్రీలకు సన్నని చీరలు నేయడానికి పొడుగుపోచ ప్రత్తి మాకు కావాలి' అని. సరే. గాంధీమహాత్ముని అభిప్రాయము అటుంచుదాము. మన చక్కని స్త్రీలకు సన్నని చీరలు కావాలని కాబట్టి, ఆ ప్రత్తినే మనము పండిద్దాము. ప్రస్తుతము మనము పొట్టిపోచ ప్రత్తి అధికముగాను, పొడుగుపోచ ప్రత్తి బహు తక్కువగాను పండిస్తున్నాము. మనకున్న భూమి మంచిది. మన రైతులు సమర్థులు. ఇక చెయ్యవలసిన పని ఒక్కటే— వారికి సరియైన రకముల విత్తనము లివ్వడమున్నూ, ప్రస్తుతం పండిస్తూన్న ప్రత్తికి బదులు పొడుగుపోచ రకములు పండించమని వారిని ప్రోత్సహించి సహాయము చేయడమున్నూ. ఇట్లా చేసినట్లయితే ఒక్క బేలు ప్రత్తి సహితం ఇంకెక్కడా దిగుమతి చేసుకోవలసిన అవసరముండదు.

ముఖ్యముగా లాంకషైరునుండిన్నీ జపానునుండిన్నీ మనము దిగుమతి అవకాశాలను గురించి ఆలోచించాలి. పైన చెప్పినట్లు ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నా మనము దిగుమతిచేసే సరుకులన్నిటిలోకల్లా ఇదే పెద్ద పద్దు. మన మిల్లులలో తయారైన బట్టలూ, చేనేతమగ్గాలలో తయారైన ఖద్దరుబట్టలూ పరదేశపుబట్టల దిగుమతిని చాలావరకు అరికట్టినవి. అయినా పరాయిదేశపుసరుకు ఒక గజమైనా మన దేశములో ఎందుకు ప్రవేశించవలెను? ముఖ్యముగా పొట్టిపోచ ప్రత్తితో తయారు కాగల రబ్బరుగుడ్డా (నీరింకనిగుడ్డ), మేజోళ్లూ, చేతి రుమాళ్లూ, కట్టుబనీనులూ వంటి వస్తువులు ఎందుకు దిగుమతి కావలెను?


సంవత్సరములో నాలుగు మాసములు మన రైతులు పనిపాట్లు లేకుండా ఉంటారని ఇదివరలో తెలుసుకొన్నాము. పొలములో పనిలేనప్పుడు వారికేపనైనా ఇవ్వవచ్చును. నూలు వడకుట, బట్టలు మగ్గములమీద నేయుట—అనే పనులు వారిచేత చేయించడంవల్ల లాభమూ ఉన్నది, కాలమూ వ్యర్థముకాదు.

మన రైతు లనేకుల ఇళ్లల్లో ఒక రాటము, ఒక చేమగ్గము, ఉన్నట్లయితే వారూ, వారి భార్యలూ, ఎదిగిన పిల్లలూ కలిసి విశ్రాంతిగా ఉన్నప్పుడల్లా పని

వెనుక చర్చించుకొన్న విషయములు కొన్నైనా మనము ఆచరణలో పెట్టగలిగినట్లయితే—విదేశ ప్రత్తి, విదేశబట్టలూ కొనడానికని ఇండియానుంచి బయటికి



మన డబ్బు పంపడము ఆపివేయగలుగుతాము; సంవత్సరములో నాలుగు నెలలపాటు పనిపాట్లులేని లక్షలకొద్ది మన రైతులకు పని కల్పించగలుగుతాము; ఇంగ్లాండు, అమెరికా దేశములలోని స్త్రీ పురుషులవలెనే మనము మన్నూ చక్కనిబట్టలు అందముగా కట్టుకోగలుగుతాము. అప్పుడు సామాన్య ప్రజానీకముయొక్క మన విధముగా ఉండేదానికి బదులు ఆకర్షణీయముగా ఉంటారు.




ప్రాచీనకాలమునుంచీ నేతపరిశ్రమ మనదేశ మాన్యతను కాపాడుతున్నది, మన పరిశ్రమలన్నింటిలోను అది పెద్దది కొంటున్నది. ఇదివరకు కుటీరపరిశ్రమలలో నేతపరిశ్రమను గురించి చర్చించుకొన్నాము. మనకు కావలసిన ఇతర వస్తువులు తయారుచేసుకోడానికి ఏ సమస్యలు మనకు ఎదురౌతున్నవో అట్టి సమస్యలే బట్టల నేత విషయములో కూడా మనకు ఎదురౌతున్నవి.

ఒక పెద్ద కర్మాగారమున్నట్లయితే—అది బట్టలు నేసినా, బొమ్మలు కుట్టినా, అగ్గిపుల్లలు తయారుచేసినా, మొలలు కొట్టినా—ఏది తయారుచేసినా సరే, దానికి కావలసిన వస్తువులు అవసరము. ముఖ్యముగా కర్మాగారాల్లో తయారైన సరుకు కొనడానికి ప్రజలుండాలి—అంటే సరుకు చెల్లుబాటు అవడానికి మార్కెట్టు అవసరము. ప్రస్తుతం కావలసిన పదార్థములు లభ్యమయ్యేటట్లుగా చాలకొంతచేసే ఇండియాదేశపు విశేష జనసంఖ్య ప్రపంచములో కల్లా పెద్ద మార్కెట్టు—.

పిమ్మట వస్తువులు తయారగుటకు **ముడిపదార్థములు** దొరకవలెనుగదా. మన దేశమునకు కావలసిన ముడిపదార్థములు చాలామట్టుకు మనకున్నట్లు ఇదివరలో తెలిసికొన్నాము. చాలా పదార్థములు సమృద్ధిగా కూడా ఉన్నవి.

తరువాత, కర్మాగారాల్లో పనిచేయడానికి మనకు కూలివాళ్లు కావాలి—**కార్మికులు.** మన పల్లెటూళ్లలో ఉన్న అదనపు జనసంఖ్య ఫాక్టరీ తలుపులు తెరవడంతోనే ప్రవేశించడానికి సిద్ధంగా ఉండడంవల్ల కార్మికుల లోటు మనకుండదు.

ఎడతెగకుండా లాభకరముగా పరిశ్రమ సాగించడానికి ఇక రెండు విషయములు మిగిలినవి. ఒకటి, వేగముగా విశేషముగా సరుకులు తయారగుటకు




రాక్షసిబొగ్గువలెనే ముఖ్యమైన ముడిలోహము అనేకము భూగర్భము నుండి మనము తీస్తున్నాము. ముడిలోహముకూడా ఖనిజమే. దానిలో కొంత లోహముంటుంది. ముడిలోహమును కొలిమిలో కరగించి లోహమును వేరుచేస్తారు. వేర్వేరు ముడిలోహములలో వేర్వేరు లోహములుంటాయి. వీటిలో కొన్ని లోహములు—ఇనుము, మాంగనీసు, క్రోమియం వంటివి—యంత్రములు నిర్మించడానికి పనికివస్తవి.

మనము ఎక్కువగా వింటూఉండేది ముడి ఇనుమును గురించే. దీనినుండి ఇనుము తీస్తారు. ఇనుముతో ఉక్కును చేస్తారు. ఇనుమును, ఉక్కును ఎన్ని అద్భుత ప్రయోజనములకు వినియోగిస్తున్నారో మునుపు తెలుసుకొన్నాము. నేటి నవీన ప్రపంచములో ఇనుము, ఉక్కు కావలసినంత ఉత్పత్తి చేయలేని, లేదా, సంపాదించలేని దేశమునకు నిలువ నీడయుండదని మనము ముఖ్యముగా జ్ఞాపకముంచుకోవాలి.

రాక్షసిబొగ్గువలెనే, ఇండియాలో ఇనుమంతా బీహారు, బెంగాలు రాష్ట్రముల గనులనుండే వస్తున్నది. మన భూగర్భములోనున్న ఇనుములో కొద్దిగా మాత్రమే మన ముపయోగించుకొంటున్నాము. రాక్షసిబొగ్గూ అంతే. ఉత్తర, మధ్య హిందూస్థానములలో ప్రపంచములోకెల్లా పెద్ద ఇనుపగనులు కొన్ని మనకున్నవి. 300 కోట్ల టన్నుల ఇనుమున్నదని చెప్పుతారు. విశేష మేమంటే— అవి పెద్దవై ఉండడము మాత్రమే కాక, చాలా ఉత్తమశ్రేణికి చెందినవి కూడాను. మనకున్న ఇనుము కొంత మంచి మేలురకముది. ఏ దేశమునకూ ఇంతకన్న మంచి రకము ఇనుము ప్రకృతి ప్రసాదించలేదు.

మనకింత సంపత్తు ఉన్నప్పటికీ, ఇతర దేశములతో పోల్చి చూస్తే మనము త్రవ్వితీసుకొనే ఇనుము బహు కొద్ది. 21-వ పుట చూస్తే ఈ విషయం బోధపడు

